క్లుప్తంగా

రాష్ట్ర స్థాయి త్రోబాల్ పోటీల్లో ప్రతిభ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో వ్యాయామ ఉపాధ్యాయుడు

గడివేముల: ఇటీవల నంద్యాల మెయిన్ మునిసిపల్ పాఠశాలలో జరిగిన రాష్ట్ర స్థాయి త్రోబాల్ ఎంపిక పోటీల్లో మండల పరిధిలోని కరిమద్దెల జెడ్పీ హైస్కూల్ విద్యార్థులు పాల్గొని సత్తాచాటారు. అండర్–14 విభాగంలో మంజూషా, నాగచైతన్య, అండర్–17 విభాగంలో సాయి ప్రసన్న, పవన్‌తేజ, మౌనిక రాణించారు. ఇందులో మంజూషా, సాయిప్రసన్న ఆయా విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని శనివారం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు బాలవెంకటేశ్వర్లు, సర్పంచ్ సుంకన్న, మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ పుల్లయ్య, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.

దివ్యాంగులకు పరికరాలు అందిస్తాం



దివ్యాంగుల వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

మద్దికెర: ఉమ్మడి జిల్లాలో రూ.2.69 కోట్ల విలువ చేసే మూడు చక్రాల వాహనాలు, ల్యాప్‌టాప్‌లు, శ్రవణ యంత్రాలతో పాటు వివిధ పరికరాలను 1,132 మంది దివ్యాంగులకు అందించామని ఉమ్మడి కర్నూలు జిల్లాల దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రైజ్ ఫాతిమా తెలిపారు. శనివారం మద్దికెర ఎంపీడీఓ కార్యాలయంలో అస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాం పథకం కింద ప్రతిభావంతులకు, సీనియర్ సిటిజన్లకు సహాయ పరికరాలు అందించేందుకు అర్హులను గుర్తించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు పరీక్షలు చేసి అర్హులైన వారికి నీతి ఆయోగ్ ద్వారా జనవరిలో పరికరాలు అందిస్తామన్నారు. సదరం సర్టిఫికెట్ల జారీకి వివరాలు నమోదు చేసుకున్నామన్నారు.

క్రమం తప్పకుండా పోషకాహారమివ్వాలి



పోషకాహారం గురించి వివరిస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్

కర్నూలు(హాస్పిటల్): గర్భిణీలు, పిల్లలకు రెగ్యులర్‌గా పోషకాహారం ఇవ్వాలని జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్ చెప్పారు. శనివారం ఆయన నగర శివారులోని వెంగన్నబావి గ్రామంలో జరుగుతున్న మిషన్ ఇంద్ర ధనస్సు కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, ఐదేళ్లలోపు పిల్లలకు ఇవ్వాల్సిన టీకాలను క్రమం తప్పకుండా ఇవ్వాలని తెలిపారు. వారి వివరాలను ఎప్పటికప్పుడు ఆర్‌సీహెచ్, యూవిన్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు. ముఖ్యంగా ఐరన్ అందించే ఆహారమైన నువ్వులు, బెల్లం, రెడ్ కిడ్నీ బీన్స్, పచ్చని ఆకుకూరలు, కూరగాయలు, డ్రైఫ్రూట్స్, గింజ ధాన్యాలు అందరూ తిని ఆరోగ్యంగా ఉండాలన్నారు. గర్భిణీగా ఉన్న సమయంలో క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, అలాగే 10 నుంచి 12 కిలోల బరువు పెరగాలన్నారు. అనంతరం ఎత్తు, బరువు తక్కువ ఉన్న పిల్లలకు ఐఎఫ్‌ఏ, విటమిన్–ఎ సిరప్‌లను పంపిణీ చేశారు. సాన్స్ కార్యక్రమంలో భాగంగా శ్వాసకోశ వ్యాధులు, జలుబు, దగ్గు, ఆయాసం కారణాలు ఉన్న పిల్లలను సర్వే చేసి అలాంటి లక్షణాలున్న వారి వివరాలను ఏఎన్ఎం యాప్‌లో నమోదు చేయాలన్నారు. వారికి మెడికల్ ఆఫీసర్ చికిత్స అందించి నయం చేస్తారన్నారు. కార్యక్రమంలో డీసీఎం ప్రసాద్, ఎంపీహెచ్ఎస్ ప్రభాకర్‌రెడ్డి, ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీ, ఆశాలు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను సమగ్రంగా విచారించాలి

కృష్ణగిరి: ఓటరు జాబితా సమగ్రంగా విచారించి సవరణ పక్కాగా చేపట్టాలని నియోజకవర్గ ప్రత్యేకాధికారి, ఎస్ఎస్ఏ అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ వేణుగోపాల్ సూచించారు. శనివారం ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాజేశ్వరి, బీఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏపీసీ మాట్లాడుతూ ఒకే వ్యక్తికి రెండు, మూడు ఓట్లు ఉంటే ఓటరు అభిప్రాయం మేరకు ఒకే ప్రాంతంలో ఉంచి మిగతా చోట్ల తొలగించాలన్నారు. ఓటరు నమోదు, సవరణ దరఖాస్తులను విచారించి ఎన్నికల అధికారులకు నివేదించాలన్నారు. అనంతరం ఆయన మండల కేంద్రంలోని భవిత కేంద్రాన్ని, మెయిన్ స్కూల్‌ను తనిఖీ చేశారు. దివ్యాంగులతో ముచ్చటించారు. చాక్లెట్లు పంచారు. మెయిన్ స్కూల్ రికార్డులు, హాజరు పరిశీలించారు. ఆయన వెంట జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ మారుతి, ఎంఈఓ–2 మద్దయ్య ఉన్నారు.

అవ్వాతాతలకు మరింత ఆనందం!

- సామాజిక పింఛన్ రూ.2,750 నుంచి రూ.3 వేలకు పెంపు
- జనవరి నుంచి అమలు
- కేబినెట్‌లో ఆమోదంతో ఆనందంలో పెన్షన్‌దారులు
- నియోజకవర్గంలో 22,967 మందికి లబ్ధి



బూజునూరుకు చెందిన వృద్ధురాలు ఎల్లమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీరు మధుబాబు(ఫైల్)



గడిగరేవులకు చెందిన వితంతువు రమిజాబీకి పింఛన్ అందిస్తున్న వలంటీరు రేష్మాబీ(ఫైల్)

మండలం పేరు	వితంతు పింఛన్లు	వృద్ధాప్య పింఛన్లు
గడివేముల	3,047	1,775
పాణ్యం	1,759	3,534
కల్లూరు	4,463	2,233
ఓర్వకల్లు	1,946	4,210

గడివేముల: అవ్వాతాతలు, వితంతువులు, ఒంటరి మహిళలకు వైఎస్ జగన్ సర్కారు అండగా నిలబడుతోంది. ప్రతినెలా 1వ తేదీన ఠంఛన్‌గా పింఛన్ అందజేస్తూ ఆదుకుంటోంది. తాజాగా నూతన సంవత్సర కానుక ప్రకటించింది. గతంలో ఇచ్చిన మాట ప్రకారం వైఎస్ జగన్ సామాజిక పింఛన్ మొత్తాన్ని రూ. 2750 నుంచి రూ.3 వేలకు పెంచారు. దీనిని ఈనెల 15వ తేదీ కేబినెట్ ఆమోదించడంతో పెన్షన్‌దారుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

గతంలో పింఛన్ అరకొర వచ్చేది. అది కూడా ఎప్పుడిస్తారో తెలియని పరిస్థితి. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత పింఛన్ మొత్తాన్ని ఒకేసారి రూ.2,250కు పెంచారు. అంతేకాకుండా పెన్షన్ అర్హత వయస్సు కూడా 65 నుంచి 60కు తగ్గించారు. దీంతో చాలా మందికి లబ్ధి చేకూరింది. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఎంపిక ప్రక్రియ కూడా అత్యంత పారదర్శకంగా ప్రభుత్వం నిర్వహిస్తోంది. పాణ్యం నియోజకవర్గంలో వితంతు, వృద్ధాప్య పింఛన్ దారులు మొత్తం 22,967 మంది ఉన్నారు. వీరికి ఏటా రూ. 250 పెంచుకుంటూ వస్తున్న సర్కారు ప్రస్తుతం నెలకు రూ.2,750 అందిస్తోంది. వచ్చే జనవరి నుంచి ఈ మొతం రూ. 3వేలు కానుంది.

ఠంఛన్‌గా పింఛన్

గత ప్రభుత్వంలో పింఛన్‌దారులు అమ్మో ఒకటో తారీఖు అనుకునేవారు. ఎక్కడ పింఛన్ ఇస్తున్నారో తెలియక వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు తీవ్ర అవస్థలు పడేవారు. పింఛన్ సొమ్ము కోసం జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. పచ్చ చొక్కావారికి, వారి సానుభూతిపరులకు మాత్రమే లబ్ధి చేకూర్చేందుకు ప్రాధాన్యతనిచ్చేవారు. అసలు పంచాయతీ కార్యదర్శి గ్రామంలో ఉన్నాడో? లేదో? తెలుసు కోవడానికే తిప్పలు పడాల్సి వచ్చేది. సెక్రటరీ వస్తారంటే తెల్లవారుజాము నుంచి పనులన్నీ విడిచిపెట్టి క్యూలో పింఛన్ పుస్తకం పెట్టి ఎదురుచూడాల్సిన పరిస్థితి. తీరా ఇచ్చేది రూ.వెయ్యి మాత్రమే. 2019లో వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చారు. నాటి నుంచి ప్రతి నెలా 1వ తేదీనే ఇంటికి వచ్చి వలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు పింఛన్ సొమ్ము అందజేస్తున్నారు.

చెప్పాడంటే చేస్తారంతే



సీఎం వైఎస్ జగన్ ఏదైనా చెబితే తప్పకుండా చేస్తారనే నమ్మకం అందరిలోనూ ఉంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేశారు. చెప్పనివి కూడా పేద ప్రజల కోసం ఎన్నో చేశారు. పింఛన్ మొత్తం చెప్పినట్లే పెంచుకుంటూ వెళ్లారు. జనవరి నుంచి రూ.3 వేలు పింఛన్ ఇస్తానన్నారు. ఇచ్చిన మాటను నెరవేర్చుకున్న వైఎస్ జగన్‌కు అండగా నిలబడతాం. –పెద్దమాబున్నీ, వితంతు గడివేముల

పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడు



సీఎం వైఎస్ జగన్ మమ్మల్ని పెద్ద కొడుకులా ఆదుకుంటున్నాడు. మాకు కుటుంబంలో గౌరవం లభిస్తుందంటే ఆయన ఇచ్చే పింఛనే కారణం. జగన్ బాబు మాటిస్తే మడమ తిప్పడు. ఆ బాబు నూరేళ్లు చల్లగా ఉండాలి. మాలాంటి వారిని మరింత ఆదుకోవాలి. మా ఆశీస్సు లెప్పుడూ జగన్ కే. –షేక్ ఉశేన్‌బీ, వితంతు పింఛన్, తిరుపాడు గ్రామం

మాకు ఆర్థిక భరోసా



ప్రతి నెలా మా ఇంటికే వచ్చి పింఛన్ అందిస్తున్నారు. గతంలో పింఛను తీసుకోవాలంటే ఎంతో ఇబ్బంది పడేవాళ్లం. నాలాంటి ఎంతో మందికి వైఎస్సార్ పింఛన్ కానుక గౌరవంగా జీవించేలాచేస్తోంది. లబ్ధిదారులంతా ముఖ్యమంత్రి జగన్‌కు రుణపడి ఉంటారు. మాలాంటి ఎందరికో సీఎం జగన్ ఆర్థిక భరోసా ఇస్తున్నారు. –షేక్ ఇబ్రహీం, వృద్ధాప్య పింఛన్ దారుడు, గడివేముల

నేడు భూమి పూజ

పాణ్యం: మండల కేంద్రం పాణ్యంలోని అయ్యప్ప రెడ్డి కాలనీలో గ్రామసంఘాల కార్యాలయం నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేస్తున్నట్లు ఏపీఎం ప్రసాద్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరవుతారని, గ్రామ సంఘాల సభ్యులు, పొదుపు సభ్యులు పాల్గొనాలన్నారు.

వారంలో మూడు రోజులు పారిశుధ్య పనులు

సి.బెళగల్: వారంలో మూడు రోజుల పాటు గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులను చేపట్టాలని ఈఓఆర్డీ సందీప్ సూచించారు. శనివారం మండల పరిధిలోని సి.బెళగల్, బురాన్‌దొడ్డి, బ్యాతోలి గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. గ్రామాల్లో వారానికి మూడు రోజుల పాటు (మంగళ, గురు, శనివారం) ప్రధాన రోడ్డు పక్కనున్న చెత్తను తొలగించాలన్నారు. ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల నివేదికలను, వివరాలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు తెలియజేయాల్సి ఉంటుందని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసనలు

పాణ్యం: డిమాండ్ల సాధనకు అంగన్‌వాడీలు సీఐటీయూ ఆధ్వర్యంలో పాణ్యం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసులు గౌడ్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

రీ సర్వే పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి

ఓర్వకల్లు: భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ శివప్రసాద్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో విలేజ్ సర్వేయర్లు, వీఆర్‌ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు సంబంధించిన సర్వే నంబర్ల ఆధారంగా భూ కొలతలు వేయాలన్నారు. అలాంటి భూములకు చెందిన రైతులకు ఇప్పటి వరకు సంయుక్తంగా ధ్రువీకరణ పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. ఇక మీదట అలా కాకుండా ఓ రైతుకు సంబంధించి గుర్తించిన ల్యాండ్ ప్రాసెస్ నంబర్ (ఎల్‌పీఎం)ను స్ప్లిట్ చేసిన తర్వాత సదరు సర్వే నంబర్లను వేరు చేసి ప్రతి రైతుకు వేర్వేరుగా అందజేయాలని సూచించారు. సమావేశంలో మండల సర్వేయర్ జయరాముడు, రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ షర్మిల పాల్గొన్నారు.

అమడగుంట్ల హైస్కూల్‌కు రూ.లక్షన్నర విరాళం



మాట్లాడుతున్న సీనియర్ నాయకుడు అమడగుంట్ల క్రిష్టారెడ్డి

కోడుమూరు రూరల్: మండలంలోని అమడగుంట్ల హైస్కూల్ తరగతి గదులకు సపోర్టు వాల్ నిర్మాణం, బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులకు తాగు నీటి వసతి కోసం వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత అమడగుంట్ల క్రిష్టారెడ్డి, గ్రామవాసి అశోక్‌కుమార్‌రెడ్డి రూ.లక్షన్నర విరాళంగా హెచ్‌ఎం అనంతయ్యకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో క్రిష్టారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతోందన్నారు. ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదవాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమ్మ ఒడి, జగనన్న విద్యా దీవెన, విద్యా వసతి తదితర పథకాలను అమలు చేస్తున్నారని, విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదువుకోవాలని క్రిష్టారెడ్డి ఆకాంక్షించారు.

ఆడపిల్లల నిష్పత్తి తగ్గకుండా చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్ఓ డాక్టర్ రామగిడ్డయ్య

కర్నూలు(హాస్పిటల్): ఆడపిల్లల నిష్పత్తి తగ్గకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు డీఎంహెచ్ఓ డాక్టర్ బి. రామగిడ్డయ్య చెప్పారు. శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా స్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆన్‌లైన్‌లో స్కానింగ్ కేంద్రాల రిజిస్ట్రేషన్, రెన్యువల్ కోసం వచ్చిన దరఖాస్తులను కమిటీ ఆమోదం కోసం ప్రవేశపెట్టారు. వీటిని జిల్లా స్థాయి అడ్వైజరి కమిటీ సభ్యులు పరిశీలించి అనంతరం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి మల్టీమెంటర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ఆమోదం కోసం పంపించారు. స్కానింగ్ సెంటర్స్‌పై సాధారణ తనిఖీలతో పాటు ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామగిడ్డయ్య మాట్లాడుతూ ఆడపిల్లల ప్రాముఖ్యత, సరైన వివాహ వయస్సుపై అవగాహన కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్‌జీఓల సహాయంతో ఆడపిల్లల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లోనూ, డిగ్రీ, ఇంటర్, నర్సింగ్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. సమావేశంలో జిల్లా నోడల్ అధికారి డాక్టర్ వై. ప్రవీణ్‌కుమార్, గైనకాలజి హెచ్‌ఓడీ డాక్టర్ శ్రీలక్ష్మి, పీడియాట్రిక్స్ హెచ్‌ఓడీ డాక్టర్ విజయానంద బాబు, రేడియాలజి హెచ్‌ఓడీ డాక్టర్ రాధారాణి, డెమో ప్రమాలాదేవి, డీపీఆర్‌ఓ శివకుమార్, ఎన్‌జీవో ప్రతినిధులు కె. శ్రీనివాసులు, ఎం. నాగరాజు, ఎస్‌ఓ హేమసుందరం, డిప్యూటీ డెమో చంద్రశేఖర్‌రెడ్డి, హెచ్ఈ పద్మావతి, ప్రోగ్రామ్ కన్సల్టెంట్ సుమలత పాల్గొన్నారు.

నేడు రాజ్యాంగ పరిరక్షణపై సమావేశం

కర్నూలు(అర్బన్): ప్రమాదంలో రాజ్యాంగం.. రాజ్యాంగాన్ని కాపాడుకోవడంలో మహిళల బాధ్యత అనే అంశంపై ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు.

విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

గడివేముల: కొన్ని ఏళ్ల నుంచి తాము ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మండల విద్యుత్ కార్మికులు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక విద్యుత్ కార్యాలయంలో వారు సమావేశమయ్యారు. కార్యక్రమంలో కార్మికులు కరీం, సురేంద్రనాథ్‌రెడ్డి, చక్రవర్తి, మద్దిలేటి, గఫూర్, మహేశ్వరరెడ్డి, రాఘవరెడ్డి, చాంద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

హొళగుంద జాతరకు ముహూర్తం ఖరారు

హొళగుంద: హొళగుంద సిద్దేశ్వరస్వామి జాతరకు ముహూర్తం ఖరారు చేసినట్లు ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు రాజ పంపన్నగౌడ్, శివశంకర్‌గౌడ్, సిద్ధార్థగౌడ్ తెలిపారు. వాస్తవంగా ఇక్కడి ప్రజలతో పాటు కర్ణాటక భక్తులు ఆయా ప్రాంతాల్లో జరిగే ఉత్సవాలకు సంబంధించి కన్నడ క్యాలెండర్లలో ముద్రించిన తేదీలను ఖరారు చేసుకుంటారన్నారు. ఈ ఏడాది వేద పండితులను సంప్రదించగా ఆ తేదీ దశమి ఉండదని.. రథోత్సవం జరపడం మంచిది కాదని భావించి కొత్త ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 13న కంకణధారణ, 16న నంది ఉత్సవం, 17న గజ ఉత్సవం నిర్వహించి 18న రథోత్సవం, 19న లంకాదహనం, 20న వసంతోత్సవం నిర్వహించేందుకు నిర్ణయించినట్లు వెల్లడించారు.

వైఎస్ఆర్‌కు నివాళి

కర్నూలు(రాజ్‌విహార్): వైఎస్ఆర్‌సీపీ బీసీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులైన ఇందిరాగాంధీ నగర్‌కు చెందిన కురువ మల్లికార్జున, పార్టీ కార్యకర్తలతో కలిసి శనివారం మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.

నేటి నుంచి ధనుర్మాస దీక్షలు

కర్నూలు(సెంట్రల్) : గోదాగోకులంలో ధనుర్మాస దీక్షలు ఆదివారం ఉదయం నుంచి ప్రారంభం కానున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు మారం నాగరాజు గుప్తా తెలిపారు. శనివారం గోదా గోకులంలో దీక్షలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.

రక్షణ కల్పించండి

కర్నూలు(అగ్రికల్చర్): కర్నూలు వెంకటరమణ కాలనీలోని కరూర్ వైశ్యాబ్యాంకు అధికారుల నుంచి వేధింపులు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, వెంటనే తగిన చర్యలు తీసుకుని కాపాడాలని క్లర్క్ కమ్ క్యాషియర్ మాణిక్యరావు తెలిపారు. నంద్యాల పట్టణానికి చెందిన తనను బ్రాంచి మేనేజర్, బ్యాంకు ఆఫీసర్, ఏజీఎంలు కుమ్మక్కై వేధింపులకు గురి చేయడమే పనిగా పెట్టుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఏ తప్పు చేయకపోయి నా... కులంపేరుతో దూషిస్తున్నారని పేర్కొన్నారు. తనకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలు కూడా ఇవ్వడం లేదన్నారు. వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి మేనేజర్, బ్యాంకు అధికారి, ఏజీఎంలు సాగిస్తున్న అక్రమాలు, వేధింపులపై సమగ్రంగా విచారణ జరిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల్లో చోటు



సాక్షి నెట్‌వర్క్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల జిల్లా కమిటీలు ఏర్పాటయ్యాయి. పాణ్యం నియోజకవర్గం నుంచి కల్లూరు అర్బన్, గ్రామీణ ప్రాంతాలకు చెందిన పలువురిని వివిధ హోదాలతో నియమించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియామకాలు చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది.

పాణ్యం నుంచి..

మండలంలో సుమారు 20 మందికి పార్టీ జిల్లా అనుబంధ విభాగాల్లో చోటు దక్కింది. ఇందులో పార్టీ జిల్లా ప్రచార విభాగం వైస్ ప్రెసిడెంట్‌గా కె. సుబ్బసత్యనారాయణ, వైఎస్సార్‌టీయూసీ సెక్రటరీగా ఎన్. రిమక్రిష్ణయ్య, యూత్‌వింగ్ జనరల్ సెక్రటరీగా పి. అమర్నాథ్‌రెడ్డి మహిళా విభాగ జాయింట్ సెక్రటరీగా మల్లమ్మ, ఎం. దానమ్మ, రైతు విభాగం జాయింట్ సెక్రటరీగా బి. బాలగంగాధర్, జిల్లా బీసీ సెల్ కమిటీ కార్యదర్శిగా కె. శేషయ్య, ఎస్సీ సెల్ జనరల్ సెక్రటరీగా ఎం. మరియమ్మ, జాయింట్ సెక్రటరీగా ఎన్ వెంకటసుబ్బయ్య, ఎస్టీ సెల్ సెక్రటరీగా ఐ. నారాయణ, మైనార్టీ సెల్ సెక్రటరీగా ఖాదర్‌సాహెబ్, వైఎస్సార్ సేవాదళ్ జాయింట్ సెక్రటరీలుగా మహేంద్రారెడ్డి, రామాంజినేయులు, స్టూడెంట్ వింగ్ జాయింట్ సెక్రటరీలుగా ఎం. మహేష్, పి. శ్రీకాంత్, వాణిజ్య విభాగం జాయింట్ సెక్రటరీలుగా ఎస్‌వీ రమణకుమార్, విజయభాస్కర్‌రెడ్డి, కల్చరల్ విభాగం జనరల్ సెక్రటరీలుగా ఎ. బాలమద్దిలేటి, పి. సహదేవుడు జిల్లా రైతు విభాగం సెక్రటరీగా బి. విజయలక్ష్మి నియమితులయ్యారు.

గడివేముల మండలం నుంచి..

జిల్లా మహిళా విభాగం వైస్ ప్రసిడెంట్‌గా పెసరవాయి గ్రామానికి చెందిన గ్రంధివేముల విమల, జిల్లా పంచాయతీరాజ్ విభాగం వైస్ ప్రసిడెంట్‌గా మంచాలకట్ట ఎంపీటీసీ ఉదారు రమాదేవి, సెక్రటరీగా కొరపాలూరు సర్పంచ్ మూలింటి మాలిక్ బాషా నియమితులయ్యారు.

ఓర్వకల్లు నుంచి..

జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా కె.తులసీధర్‌రెడ్డి (నన్నూరు), జిల్లా పంచాయతీరాజ్ విభాగం జిల్లా కార్యదర్శిగా వై. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి(శకునాల), ఎస్సీ సెల్ విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా చేట్ల సతీష్‌బాబు(ఓర్వకల్లు), విద్యార్థి విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా చేట్ల నవీన్(ఓర్వకల్లు), ఎస్టీ సెల్ విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా కె.లక్ష్మణనాయక్ (గుడుంబాయి తండా), రైతు సంఘం విభాగం జిల్లా సంయుక్త కార్యదర్శిగా బొమ్మన రామిరెడ్డి (ఉయ్యాలవాడ), వైఎస్సార్ సేవా దళ్ సంయుక్త కార్యదర్శిగా పి.దస్తగిరి (ఉప్పలపాడు) తదితరులకు చోటు కల్పించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం తెలిపింది.

కల్లూరు మండలం నుంచి..

జిల్లా మైనార్టీ వింగ్ జిల్లా ప్రసిడెంట్‌గా జిలానీ బాషా, ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడిగా ఎస్.శివ, క్రిస్టియన్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడిగా జి.జే.సుకుమార్, యూత్‌వింగ్ జిల్లా ఉపాధ్యక్షుడిగా వై. శివారెడ్డి, సెక్రటరీగా రాకేష్, జాయింట్ సెక్రటరీగా సాయికృష్ణ, విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడిగా కె. శివ, బీసీ విభాగం జనరల్ సెక్రటరీగా కె. నాగేశ్వరమ్మ, జాయింట్ సెక్రటరీగా టి. గోపీనాథ్, వైఎస్ఆర్‌టీయూ అధ్యక్షుడిగా కె. భీమాశంకర్‌రెడ్డి, సేవాదల్ జనరల్ సెక్రటరీగా ఆనంద్‌తో పాటు పలువురికి వివిధ హోదాల్లో అవకాశం లభించింది.

ఐకమత్యంతోనే అభివృద్ధి సాధ్యం

- గిరిజన శంఖారావం వాల్ పోస్టర్ ఆవిష్కరణలో ఎమ్మెల్యే సుధాకర్



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్

కర్నూలు సిటీ: ఐకమత్యంతోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమని కోడుమూరు ఎమ్మెల్యే డా.జరదొడ్డి సుధాకర్ అన్నారు. శనివారం స్టాంటన్‌పురంలోని వైఎస్ఆర్‌సీపీ నియోజకవర్గ కార్యాలయంలో గిరిజన శంఖరావం వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అణగారిన ఎస్సీ, ఎస్టీల కోసం అన్ని ప్రాంతాల్లో పర్యటిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో తమ దృష్టికి వచ్చిన సమస్యలను వెనువెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. వచ్చే నెల 7వ తేదీన విజయవాడలోని తుమ్మల పల్లి క్షేత్రంలో జరిగే గిరిజన శంఖారావానికి పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో గూడూరు, సి.బెళగల్, కర్నూలు జెడ్పీటీసీలు మౌలాలి, గిరిజోన్, ప్రసన్నకుమార్, మార్కెట్ యార్డు మాజీ డైరెక్టర్ మహబూబ్ బాషా, బంజార ధర్మసేన రాష్ట్ర అధ్యక్షుడు రాజా రాం నాయక్, జీపీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, జిల్లా అధ్యక్షుడు జయరాం నాయక్, గుడుంబ తండా శీను నాయక్, ఆనంద్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల ఏర్పాటు

- నియోజకవర్గానికి చెందిన పలువురికి అవకాశం

కోడుమూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ విభాగాల కమిటీలు ఏర్పాటయ్యాయి. ఇందులో కోడుమూరు నియోజకవర్గానికి చెందిన పలువురిని వివిధ హోదాల్లో నియమించారు. ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియామకాలు చేపట్టినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేసింది.

- **బీసీ సెల్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బీజీ రామచంద్ర, సెక్రటరీలు దస్తగిరి, మధు, జాయింట్ సెక్రటరీలు బేస్త గోపాల్, ఏ.శ్రీనివాసులు.
- **మైనార్టీ సెల్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ అబ్రహం, సెక్రటరీ మద్దిలేటి, జాయింట్ సెక్రటరీ పి.ఆనంద్.
- **కల్చరల్ వింగ్:** డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ కె.రంగన్న, జనరల్ సెక్రటరీ ఎన్.బాలరాముడు, సెక్రటరీలు దౌలా, బి.మద్దిలేటి, జాయింట్ సెక్రటరీలు జి.వెంకటేశ్వర్లు, సుభహాన్.
- **మహిళా విభాగం:** జిల్లా ఉపాధ్యక్షురాలు ఎం.జ్యోతి. జనరల్ సెక్రటరీ బందరు ఐశ్వర్య, సెక్రటరీలు అజీమా, భారతి, జాయింట్ సెక్రటరీలు దానమ్మ, ఖాజాబీ.
- **మైనార్టీ సెల్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ ఎ.షాజిత్ ఆలీ, సెక్రటరీలు మగ్బుల్‌బాషా, ఎస్ఎం.బాషా, జాయింట్ సెక్రటరీలు షేక్ ఖాజాబందె నవాజ్, అన్వర్ బాషా.
- **పంచాయతీ రాజ్ వింగ్:** డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ బాలక్రిష్ణ, జనరల్ సెక్రటరీ మధుసూదన్‌రెడ్డి, సెక్రటరీలు కె.కొండారెడ్డి, శ్రీనివాసరెడ్డి, జాయింట్ సెక్రటరీలు బి.మద్దిలేటి, బీకె.రాఘవేంద్ర.
- **పబ్లిసిటీ వింగ్:** డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ఎల్.వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రటరీ జి.మల్లారెడ్డి, సెక్రటరీలు మనోహర్‌రెడ్డి, మోహన్‌బాబు, జాయింట్ సెక్రటరీలు ఎస్.శంకర్‌రెడ్డి, కె.గిడ్డయ్య.
- **రైతు విభాగం:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా ఎ.మహేశ్వరరెడ్డి, సెక్రటరీలు తిరుమలరెడ్డి, భద్రారెడ్డి, జాయింట్ సెక్రటరీలు వేణుగోపాల్‌రెడ్డి, ఎల్.కొండయ్య.
- **ఎస్సీ సెల్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీగా కె.జానీ, సెక్రటరీలు ఎర్రన్న, భాస్కర్, జాయింట్ సెక్రటరీలు ప్రసాద్, నాగేష్.
- **ఎస్టీ సెల్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ ధనుంజయ, జాయింట్ సెక్రటరీలు బజారి, సుంకన్న.
- **స్టూడెంట్ వింగ్:** డిస్ట్రిక్ట్ ప్రెసిండెంట్ ఆర్.ప్రశాంత్‌కుమార్, జనరల్ సెక్రటరీ సోముగౌడ్, సెక్రటరీలు బి.శ్రీకాంత్‌రెడ్డి, చక్రపాణిరెడ్డి, జాయింట్ సెక్రటరీలు ఆర్.సంతోష్, అనూక్.
- **వాణిజ్య విభాగం:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ సంపత్, సెక్రటరీలు రామక్రిష్టారెడ్డి, షేక్ షేక్షావలి, జాయింట్ సెక్రటరీ బోయ సులిరాజు, క్రిష్టారెడ్డి.
- **వికలాంగుల విభాగం:** డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ గోపాల్, సెక్రటరీలు శ్రీనివాసులు, బి.రాజు, జాయింట్ సెక్రటరీగా చంద్ర.
- **వీవర్స్ వింగ్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ ఏకాంబరం, సెక్రటరీలు వెంకటేష్, దానకర్ణ, జాయింట్ సెక్రటరీలు జి.సాయిముకేష్, వెంకటేశ్వర్లు.
- **యూత్ వింగ్:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ కె.గిరిప్రసాద్, సెక్రటరీలు సూర్య, దామోదర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు కౌసిక్‌రెడ్డి, బలరాం.
- **వైఎస్సార్ సేవాదళ్:** డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మన్న, సెక్రటరీలు ఎస్.నాగేశ్వరరెడ్డి, పి.హరినాథ్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీలు ఎస్.కైలాస్‌పతి, ప్రకాష్ ఆచారి.
- **వైఎస్సార్ టీయూసీ:** డిస్ట్రిక్ట్ జనరల్ సెక్రటరీ బి.మధు, సెక్రటరీ ఈడిగ ప్రసాద్, సెక్రటరీ ఆదామ్, జాయింట్ సెక్రటరీలు ఆర్.శివరాముడు, వై.పకాయర్.